



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 18 ఎడిటర్ : పాలగోని రాజేష్ శుక్రవారం-14 -03-2025 పేజీలు : 8 వెల : 4-00




## ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం
- గాంధీ కుటుంబంలో నాకుమంచి అనుబంధం..
- దానిని ఎవరి కోసం నిరూపించుకోవాల్సిన అవసరం లేదు
- సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## మరోమారు భగ్గుమన్న పసిడి ధర

### రూ.600 పెరిగి రూ.89,450కి చేరిక



న్యూఢిల్లీ,మార్చి13(ఆర్‌ఎన్‌ఎ): తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పైకెగసింది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్ కారణంగా దేశీయంగా మరోసారి పసిడి ధర ఆకాశాన్ని తాకింది. దేశ రాజధాని దిల్లీలో గురువారం 10 గ్రాముల 99.9 శాతం స్వచ్ఛమైన పుత్తడి ధర రూ.600 పెరిగి రూ.89,450కి చేరింది. ఫిబ్రవరి 20న పసిడి ధర రూ.89,450గా నమోదైంది.

### రైతుల సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం

- రైతులు ఆనందంగా ఉండేలా పథకాల అమలు
- సీతారామ ప్రాజెక్టుతో 3లక్షల ఎకరాలకు సాగునీరు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



ఖమ్మం,సాయి సూర్య

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. 'ప్రతి రైతు ఆనందంగా ఉండాలి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా అధికారులు వెంటనే స్పందించాలి' అని సూచించారు. అలాగే, 'రైతు భరోసా పథకం కింద ఈ నెలాఖరు వరకు రూ.10 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నాం' అని వెల్లడించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే

మిగతా 2లో

## డీలిమిటేషన్‌తో

మిగతా 2లో

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో రేవంత్ వ్యాఖ్యలు
- ముఖ్యమంత్రి కామెంట్లపై రాజకీయవర్గాల్లో చర్చ
- కాంగ్రెస్ అధిష్ఠానంతో బంధం చెడిందని ప్రచారం
- రేవంత్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదంటూ వార్తలు

- 22న జెఏసి సమావేశానికి రేవంత్‌కు డిఎంకె ఆహ్వానం
- పార్టీ ఆదేశాలు తీసుకుని వస్తానని వెల్లడించిన రేవంత్
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్
- సమావేశమైన ఫొటోలు చూపాల్సిన అవసరంలేదు
- రాహుల్ 'సిద్ధాంతం' వ్యాఖ్యలతో ఆత్మరక్షణలో సీఎం
- కవరింగ్ కోసమే అడగకుండా ముఖ్యమంత్రి వివరణ?



న్యూఢిల్లీ,సాయి సూర్య

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను

### తెలంగాణలో

## 'భారత్ సమ్మిట్

- ఒబామా లాంటి ప్రముఖుల హాజరు
- 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
- కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి



## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు



2లో

సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం

బిజెఎల్‌పి నేత ఏలేటి వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం



## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్
- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్ రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్

వివరాలు 2లో

### నేడు జనసేన విజయకేతన సభ

## యువత పోరుగా మార్చారు

- భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు
- దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల

కాకినాడ,సాయి సూర్య




జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచ నాలకు మించి విజయ వంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజక వర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ,

మిగతా 2లో


మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా

Social Media లో గడుపుతూ ఉంటారా ...?

మీకు తెలుసా ...?

మీ వయసు 18 సంవత్సరాలు నిండినట్లయితే ...

ఇప్పుడు మీరు ఆన్లైన్ లో వర్క్ చేస్తూ నెల నెలా ...

15,000 నుంచి 20,000

సంపాదించే అవకాశం ఉంది. కంపెనీ వివరాలు, వర్క్ వివరాల కోసం వెంటనే

6305474556 నెంబర్‌కు హాయ్ అని వాట్సఅప్ చేయండి.

STUDENTS, EMPLOYEES, HOUSE WIFE`S

కూడ చేయవచ్చు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 14 మార్చి 2025

## జగన్‌తో పిన్నెల్లి గ్రామస్థుల భేటీ

(మొదటి పేజి (తరువాయి)

వారికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగన్ భరోసానిచ్చారు.తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్‌ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. దాదాపు 400 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేసింది. బహిష్కరణకు గురైన కుటుంబాలు మైనారిటీ, ఎస్సీ, బీసీలకు చెందినవే కావడం గమనార్హం. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు వైయస్ జగన్‌ను కలిశారు. వీరితో పాటు తురకపాలెం, మాదెనపాడు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన మరికొంత మంది కూడా జగన్‌ను కలిశారు. పిన్నెల్లి గ్రామ బహిష్కరణ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపరంగా హైకోర్టులో కూడా పోరాడుతుంది. వచ్చే రెండు నెలల్లో ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి ఆపార్టీ సిద్ధమవుతుందని సమాచారం.

## అప్పులున్నా అభివృద్ధి ఆగడం లేదు

హైదరాబాద్,మార్చి13 తెలంగాణ శాసన సభలో బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. ప్రభుత్వ విధానాలపై బీజేపీ నిరాధార ఆరోపణలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, 'మేము ఏ పథకాన్ని నిలిపివేయలేదని స్పష్టంగా చెప్పగలము. ప్రభుత్వం కొత్త ఉద్యోగ నియామకాలకు ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని సూచిస్తున్నాం' అని చెప్పారు. నిజానికి అప్పులు ఉన్నాయనే విషయం మాకు తెలుసు. అయితే, ఆర్థిక వ్యవస్థీకరణ చేస్తున్నాం. తెలంగాణ ఆర్థికంగా ఎదిగిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలన అనుభవం కలిగినది, పాత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త పథకాలను కూడా అమలు చేస్తున్నాం' అని ఆయన వివరించారు.


## ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

హైదరాబాద్,మార్చి13మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు

హైదరాబాద్,మార్చి 13 మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు – సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకుముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.

## విజయసాయి మొన్నటి వరకు కోటరీలోనే ఉన్నారు



అమరావతి,మార్చి13 జగన్మోహన్ రెడ్డి కోటరీ అంటే వైసీపీ కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీలో కోటరీ ఉండదో చెప్పాలి.. అది ప్రతీ వ్యవస్థలో భాగం.. మొన్నటి వరకు కోటరీలో వున్న సాయిరెడ్డి వ్యాఖ్యలను ప్రజలు హర్షించరని ఫైర్ అయ్యారు.. విజయసాయిరెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన.. మొన్నటి వరకు సాయిరెడ్డి చెప్పిన పూజారుల్లో ఆయన ఒకరు కదా అని ప్రశ్నించారు.. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత వ్యవసాయం కాదు రాజకీయం చేస్తారనేది అర్థం అయ్యిందన్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన తర్వాత ఇంత కంటే గొప్పగా మాట్లాడతారని భావించలేం అంటూ సాయిరెడ్డిపై సెటైర్లు వేశారు మరొకరి మీద ప్రేమ పుడితేనే మనసులు విరిగిపోతాయి.. రాజీనామా తర్వాత ఇక ఏ రాజకీయ పార్టీలో చేరనని చెప్పిన మాటలకు నిన్నటి వ్యాఖ్యలకు తేడా కనిపించిందన్నారు. 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి వుంటే ఇప్పుడు వెళ్లిపోయిన వాళ్లు.. ఎలాంటి వ్యాఖ్యలు చేసేవాళ్లు.. ఈ విధంగా స్పందించే వాళ్లా..? అని నిలదీశారు.. ప్రతీ మంగళవారం అప్పులు చెయ్యడం కోసం బటన్ నొక్కుతున్నారు..

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

(మొదటి పేజి (తరువాయి)

ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగ నున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు. ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.

తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు.

ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగ నున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్య మంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ప్రక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది.

ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

(మొదటి పేజి (తరువాయి)

ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా గురువారం సభలో అధికార, విపక్షాల మధ్య జరిగిన వాగ్వాదంతో అసలే ఉద్రిక్తంగా ఉన్న వాతావరణం.. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలతో మరింత వేడెక్కింది! ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలని అధికార పార్టీ ఎమ్మెల్యేలు పట్టుపట్టారు. ఒక దశలో.. జగదీశ్‌రెడ్డిపై బహిష్కరణ వేటు వేస్తారనే ప్రచారం కూడా జరిగింది. కానీ ఆయన్ను సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి చర్యలపై చర్చించేందుకు ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని సభ నిర్ణయించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అసెంబ్లీలో తొలి సస్పెన్షన్ ఇదే. గురువారం సభ ప్రారంభం కాగానే విప్ ఆది శ్రీనివాస్.. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా ఛిన్నాభిన్నం చేసిందని.. పదేళ్ల విధ్వంసాలతో గాయపడ్డ తెలంగాణ ఇప్పుడు కోలుకుంటోందని ఆది శ్రీనివాస్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. 'కమీషన్ ఫర్ ఫోర్ మెంబర్స్' అంటూ.. కేసీఆర్, కేటీఆర్ కవిత, హరీశ్ పేర్లను పరోక్షంగా ప్రస్తావించి, విమర్శించారు. 'గవర్నర్ ప్రసంగం కూడా వినలేని ప్రతిపక్షం అవసరమా?' అని ప్రజలు అనుకుంటున్నారని వేముల వీరేశం మండిపడ్డారు. వారి తర్వాత.. బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన ప్రసంగాన్ని తాము విన్నామని, ఇంటికి పుస్తకాలు కూడా తీసుకెళ్లి చదివామని.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, చాట్ జీపీటీ వినియోగించి ప్రసంగం తయారు చేసినట్లుందని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. గవర్నర్ ప్రసంగం 'డ్రై'గా, విజన్ లేకుండా ఉందని.. దాన్ని మనసుపెట్టి తయారు చేయలేదని.. మనసు కవి ఆత్రేయ బతికుంటే ఈ ప్రసంగం చూసి, ఆత్మహత్య చేసుకునేవారని విమర్శించారు. 'సభలో ఉండమంటే ఉంటాం... పొమ్మంటే పోతాం' అని ఆగ్రహంగా అన్నారు. ఆయన వ్యాఖ్యలపై శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పందించారు. "గతంలో మంత్రిగా పనిచేశారు. అనుభవం ఉన్న



వ్యక్తి మీరు. స్పీకర్‌ను బెదిరించే ధోరణి వద్దు. ఆ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోండి" అని సూచించారు. శ్రీధర్‌బాబు మాటలకు జగదీశ్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడ్డుతగులుతుండడంతో స్పీకర్ జోక్యం చేసుకుని.. "జగదీశ్ రెడ్డిగారూ అసహనానికి గురికాకండి" అన్నారు. దీనికి జగదీశ్ రెడ్డి.. "మేమా?" అని ప్రశ్నించగా.. "మీరే" అన్నారు స్పీకర్. సహనంతో మాట్లాడి, సభా సంప్రదాయాలను కాపాడాలని సూచించారు. దీనికి జగదీశ్ రెడ్డి.. తాను ఏ సభా సాంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడానో చెప్పాలన్నారు. అందుకు స్పీకర్.. "నన్ను ప్రశ్నించడమే సభా సాంప్రదాయాలకు విరుద్ధం" అని స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి (తరువాయి)

3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించబోతున్నాం అని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా బేతుపల్లి, లంకాసాగర్ ప్రాజెక్టులకు గోదావరి నీళ్లు చేరనున్నాయి. అలాగే, శ్రీరామ చంద్రుని కృపతో కొద్ది నెలల్లోనే గోదావరి జలాలను సాగు కోసం వినియోగించగలమని తెలిపారు. జిల్లా సత్తుపల్లి మండలం యతాలకుంట గ్రామంలో సీతారామ టన్నెల్ వద్ద వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై విశేషాలు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో సత్తుపల్లికి ప్రత్యేక గుర్తింపు ఉందని, తాను రాజకీయ చైతన్యం వచ్చినప్పటి నుండి అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో రోడ్డు మార్గాలను విస్తృతంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుతం ప్రతి గిరిజన గ్రామానికి రహదారులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. విద్య కోసం పిల్లలు స్కూల్స్‌కు సులభంగా వెళ్లగలిగే పరిస్థితి రావడం తనకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రజలకు నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదని మంత్రి అభిప్రాయపడ్డారు. సత్తుపల్లిలో ఎలాంటి సమస్యలు లేవని, స్థానిక ఎమ్మెల్యే రాగమయి ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 'పంటలు లాభసాటిగా ఉండేలా హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలి. హార్టికల్చర్ చేయలేని స్థితిలో ఉంటే వరి పండించండి' అని సూచించారు. ఫామాయిల్ ధర గతంలో రూ.1200గా ఉండేదని, ప్రస్తుతం అది రూ.20,800కి పెరిగిందని తెలిపారు. అలాగే, ఉగాది నాటికి ఖమ్మం జిల్లాలోని కల్లూరు గూడెంలో ఫామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నట్లు ప్రకటించారు.
ఖమ్మం నుంచి రాజమండ్రికి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం ఆగస్టు 15నాటికి పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దీనితో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని, వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. 'నా మొట్ట మొదటి కోరిక సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడమే' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ సహకారంతో ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి, రైతులకు నీటిని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సత్తుపల్లి అభివృద్ధిలో తమ ప్రభుత్వం కృషి చేస్తుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.

## తెలంగాణలో 'భారత్ సమ్మిట్'



న్యూఢిల్లీ,మార్చి13 తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తు న్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు దిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియ కుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు.

# షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో ఘనంగా కామదహన వేడుకలు




షాద్‌నగర్ సూర్య టుడే ప్రతినిధి (మార్చి 13)

: షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామంలో హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకొని కామదహన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురాణ గాథల ప్రకారం, భక్త ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు చంపాలని యత్నించినా, భగవంతుని కృపతో ప్రహ్లాదుడు రక్షించబడ్డాడు. ఈ నేపథ్యంలో, ప్రతియేటా హెూలీ పర్వదినానికి ముందురోజు కామదహనం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఈ వేడుకలో భాగంగా, గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కట్టెలను కుప్పగా పేర్చి కామున్ని దహనం చేశారు. కార్యక్రమానికి పలువురు గ్రామవాసులు, పెద్దలు, యువత పాల్గొని భక్తిశ్రద్ధలతో కామదహనాన్ని జరిపారు.పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఆలోచనలతో జీవితాన్ని హెూలీ సందర్భంగా సమాజంలో ప్రేమ, సౌభాగ్యం పెరిగి అందరూ ఆనందంగా ఉండాలని కాలనీవాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చీపిరి శివరాములు యాదవ్ సింగపాగఅనిల్ కుమార్ కృష్ణ ,వెంకటేష్, సింగపగ యాదయ్య కావలి కృష్ణయ్య, చీపిరి రమేష్, కుమార్ యాదవ్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శిగా సపవత్ కిషన్ నాయక్ నియామకం

### ఎమ్మెల్యే చేతుల మీదుగా నియమాక పత్రం అందజేత



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 13):. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ యాచారం మండల ప్రధాన కార్యదర్శిగా సపావత్ కిషన్ నియమితులయ్యారు. గురువారం హైదరాబాదులో తిరుమల హిల్స్ లో ఎమ్మెల్యే రంగారెడ్డి నివాసములు ఆయన చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందించారు. కాంగ్రెస్ లో కష్టపడ్డ వారికి సముచిత న్యాయం జరుగుతుందని నాయకులకు వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సన్నాయిల శ్యాంసుందర్, యువజన కాంగ్రెస్ నాయకులు గొరిగే హరికిషన్, మోతిలాల్ నాయక్, వరికుప్పల తిరుమలేష్, పూజారి రాకేష్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కానమోని జంగయ్య, కంబాలపల్లి రమేష్, దేవ్ సింగ్, రాజేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిసిసి మహేష్ గౌడ్ ని కలిసిన మస్కు నరసింహ

### ఆయనకు శాలువాతో సత్కారం



యాచారం సూర్య న్యూస్ (మార్చి 13):. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం గాంధీభవన్ లో పిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్క నరసింహ శాలువతో సన్మానించారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన భూతరాజు ఆంజనేయులు



చండూర్ మార్చి 12 (సూర్య టుడే): చండూరు మండలం పరిధిలోని గుంద్రపల్లి గ్రామానికి చెందిన వాస్తవ్యులు భూతరాజు ఆంజనేయులు నూతనంగా ఎన్నికయ్యారు. నిరంతరం పార్టీకి పనిచేస్తున్నటువంటి వారి సేవలను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి ఇవ్వడం జరిగింది. భూత రాజు ఆంజనేయులు మాట్లాడు తూ నాకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు ఇచ్చినం దుకు మునుగోడు నియోజ కవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేతావత్ బీల్యా నాయక్



చింతపల్లి, సూర్యుడు న్యూస్ ప్రతినిధి మార్చి 13

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు గురువారం మాల్ లో నిర్వహించగా కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తేలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్. ఈ కార్యక్రమంలో బాదేపల్లి నిరంజన్,పడకంటి రాజు,అంకం శ్రీను,గ్యార పోషయ్య, దుర్గయ్య,జిట్ట జగన్, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్,కట్కూరి నారయ్య,క్రిష్ణ, రామకృష్ణ,రవి, జంగయ్య, జైపాల్ నాయక్,సునిల్,గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి ని బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేయాలి

- దళిత సమాజానికి కెసిఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి.

- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్.




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 13

దళితుడైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ దళిత స్పీకర్ ఉండడం సహించలేక అహంకారంతో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్ ని అవమానించిన జగదీశ్ రెడ్డి దళిత సమాజానికి, తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఎక్కడికక్కడ అడ్డుకొని ప్రత్యక్ష దాడులకు కూడా వెనుకాడమని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. అలాగే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దళితులని నిలువునా మోసం చేశారని మండిపడ్డారు. నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని, దళితులు ఉన్నత పదవులలో ఉండడాన్ని చూసి ఓర్వలేక, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఇలాంటి అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని అన్నారు.

# పట్నం నియోజకవర్గం సేవాదళ్ ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి భాస్కర్ గౌడ్ నియామకం

### ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రం అందజేత





యాచారం సూర్య న్యూస్ ( మార్చి 13):. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి భాస్కర్ గౌడ్ నియమితుల య్యారు. గురువారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల పరిధి లో మాల్ గ్రామానికి చెందిన భాస్కర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో నియోజకవర్గం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన్ను అభినందించారు. పార్టీ చెప్పిన పద్ధతిలో, క్రమశిక్షణ కలిగిన నాయకుడు, నీతికి నిజాయితీకి పేరు ఉన్న నాయకుల్ని ఎమ్మెల్యే రంగారెడ్డి గుర్తించి, నియోజకవర్గంలో సేవాదళ్ ఉపాధ్యక్షుదు పదవిని స్వీకరించడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, శ్యాంసుందర్, వరికుప్పల తిరుమలేష్, కిషన్ నాయక్, పూజారి రాకేష్, గురిగె హరికిషన్, గ్రామ అధ్యక్షులు కానమోని జంగయ్య, రాజేందర్, కంబాలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ చండూరు మండల 6వ మహాసభలను జయప్రదం చేయండి.



చండూర్ మార్చి 13 (సూర్య టుడే):

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ చండూరు మండల 6 వ మహాసభలు ఈనెల 20 వ తారీకు న చండూరు మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభల కరపత్రాన్ని మండల నాయకులతో సభ్యులతో కలిసి డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 సంవత్సరంలో నవంబర్ 1, 2,3, తారీకులలో పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో మొదటి మహాసభల్లో ఏర్పడిందని గుర్తు చేశారు. నాటి నుంచి నేటి వరకు యువజన సమస్యల మీద, స్థానిక సమస్యల మీద అనేక పోరాటాలు నిర్వహిస్తూ భారతదేశంలోని ఒక కోటి 50 లక్షల సభ్యత్వం తోటి అతిపెద్ద యువజన సంఘం ఎదిగిందని తెలియజేశారు. మన చండూరు మండలంలో కూడా అనేక సమస్యల మీద పోరాటాలు నిర్వహించామని, యువకులు చెడు మార్గంలో నడవకుండా గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. చండూరు నుంచి చిర్ధపల్లి మీదుగా కొరటికల్ కలుపుకొని నల్గొండకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని, చిర్ధపల్లి నుంచి కొరటికల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యల మీద ఉన్నత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని. మండల వ్యాప్తంగా ఉన్న తాగునీటి, సాగునీటి సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఒక ఉత్సవాలుగా నిర్వహిస్తూ విద్యార్థులకు బహుముఖ పోటీలను మరియు యువతను క్రీడా పోటీలలో పాల్గొనే విధంగా ఉత్తేజపరుస్తూ వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు.

ఈ మహాసభలు వచ్చే మూడు సంవత్సరాలు మండలంలో స్థానిక, ప్రజా సమస్యల మీద, యువజన సమస్యల మీద, విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు అందరికీ అందేలా మా యొక్క పోరాటాలు ఉంటాయని ఆ దిశగా భవిష్యత్తు కార్యాచరణ ఈ మహాసభల్లో రూపుదిద్దుతామని తెలియజేశారు. ఈ మహాసభలకు వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు, యువకులు హార్దికంగా, ఆర్థికంగా సహకరించి ఉద్యమానికి మరింత చేయూతనివ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జేర్రిపోతుల ధనుంజయ గౌడ్, డివైఎఫ్ఐ మండల నాయకులు అయితగోని నాగరాజు, పగిళ్ల మధు, శ్రావణ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకలు

కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 13 మార్చ్

కుమ్మరి శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము గార్ల ఆధ్వర్యంలో గురువారం కొండమల్లేపల్లి చౌరస్తాలో ప్రముఖ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్ల కుమ్మరి కులంలో ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో గోపవరం అనే గ్రామంలో కేసన శెట్టి కుటుంబంలో జన్మించిందని అన్నారు. తల్లి చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రీ కేసన సంరక్షణలో ఆమె పెరిగింది అన్నారు. తండ్రి శివ భక్తుడు కావడంతో ఆమె చిన్నతనం నుండి దైవానుగ్రహంతో ముందుకెళ్లిందని ,తనకు శాస్త్రీయ విద్యతో కాకుండా భగవద్దత్తమైన వర ప్రసాదం వల్లనే కవిత్వంలో రాణించిందన్నారు. సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులో సరళమైన భాషలో రాసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అప్పటినుండి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. మొల్లమాంబ 1440- నుండి 1530 కాలంలో 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ కవిగా ప్రాచుర్యం పొందిందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో తన కవిత్వాన్ని చూపిందన్నారు .మొల్ల ఏ విధమైన సంప్రదాయ విద్యను నేరవకుండా దైవాంశ అనుగ్రహంతో రామాయణాన్ని తెలుగులో రాసిందని,అట్టి రామాయణం ఆరుకాండములలో ఎనిమిది వందల డెబ్బై పద్యాలతో రచింఒబడిందన్నారు. తాను రచించిన రామాయణాన్ని ఆ కాలంలో కవుల లాగా మణులకు, మాణిక్యాలకు, కీర్తి ప్రతిష్టలకు అమ్ముకోలేదని సాక్షాత్తు శ్రీరామచంద్రుడికి అంకితం చేసిందన్నారు. ఆ రోజుల్లో వీర వనితగా అగ్రవర్ణాల చేతిలో అణిగిపోతున్న ,వివక్షకు గురవుతున్న వెనకబడిన జాతుల పక్షాన నిలబడి వారిని చైతన్యం చేసింది అని అన్నారు. అలాంటి గొప్ప కవి మా కుమ్మరి కులంలో పుట్టడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఆ రోజుల్లోనే సనాతన ధర్మాన్ని ఎంతగానో ప్రచారం చేసిందన్నారు. కవి రత్న బిరుదు కూడా ఆమెకు లభించిందన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా ఆమె పేరున ఫోటోతో విడుదల చేయడం అభినందనీయమన్నారు. భావితరాలకు కవయిత్రి మొల్ల మాంబ గారి చరిత్రను తీసుకెళ్తామని అన్నారు. అందరూ ఆమె అడుగుజాడల్లో నడవాలన్నారు. మహిళలపై వివక్ష చూపుతున్న ఆ రోజులలో ధైర్యంగా సమస్యలను ఎదుర్కొని గుర్తింపు పొందిన వీరవనితను ప్రస్తుత మహిళలందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమానంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి యాదగిరి, తోటపల్లి కలమ్మ, బొడ్డుపల్లి ధనమ్మ, తోటపల్లి శ్రీను ,బొడ్డుపల్లి రమేష్ గణపురం రాంబాబు, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల జంగయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి నిరంజన్, గణేష్ ,బొడ్డుపల్లి నరేష్, నాగేష్ ,వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# అఖిల్ భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

- బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి.
- పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి.
- ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందినీ వెంటనే భర్తీ చేయాలి.
- విశ్వవిద్యాలయాల బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ కేటాయించాలి.
- టి ఏ ఎఫ్ ఆర్ సి ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి.



ఇబ్రహీంపట్నం,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 13 వీరపట్నం జిల్లా కన్వీనర్ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ దొంతగోని శివ కృష్ణ మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని వీర పట్నం జిల్లా కన్వీనర్,వర్కింగ్ కమిటీ మెంబర్ జిల్లా కన్వీనర్ దొంతగోని శివకృష్ణ డిమాండ్ చేశారు.విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకొస్తామని ,అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవితితల్లి ప్రేమ చూపిస్తున్నది అని అన్నారు.గత సంవత్సర బడ్జెట్ లో కేవలం 7% నిధులే కేటాయించి, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు. చిన్న రాష్ట్రాలైన ఈశాన్య రాష్ట్రాల్లో సైతం వాటి బడ్జెట్లో 12-13% నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో 90% మంది విద్యార్థులు బీసీ, ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులే,వారందరూ కూడా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యశిస్తున్నారు.కానీ ఈ ప్రభుత్వం సుమారు 8000 కోట్ల రూపాయల ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ లో పెట్టి పేద వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల దగ్గర నుండే యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి.ఆ ఫీజులు కట్టలేక చాలా మంది విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపేస్తున్నారు.విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సైతం సర్టిఫికెట్లు కూడా పొందలేక పోతున్నారు రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా కొన్ని నెలల క్రితం ఫీ రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేదని ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునిచ్చాయి, ఇప్పుడు బకాయిలను విడుదల చేయకపోతే సెమిస్టర్ పరీక్షలను బహిష్కరిస్తామని అంటున్నాయి.అనేక ప్రైవేటు విద్యాసంస్థల యజమానులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారు, ఇది చాలా దారుణం. విశ్వవిద్యాలయాలకు వాటి బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాంట్ పెంచకుండా ప్రైవేటు యూనివర్సిటీల వలె విద్యార్థుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేసి జీతాలు ఇచ్చే పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించింది. అన్ని యూనివర్సిటీల్లో స్వీయ ఆర్థిక స్వావలంబన పేరుతో ఇబ్బడి ముబ్బడిగా ఫీజులు పెంచి విద్యార్థుల రక్తం తాగుతున్నారు.( ఉదా,, కాకతీయ యూనివర్సిటీ బడ్జెట్ 380 కోట్లు అయితే ప్రభుత్వ బ్లాక్ గ్రాంట్ 120 కోట్లు).

గురుకులాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలో 83 మంది పేద పిల్లలు మరణించారని అయినా ఈ ప్రభుత్వం మొద్దునిద్ర వీడట్లేదు వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ముక్కు పచ్చలారని పిల్లల మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత. ఆర్భాటంగా ఏర్పాటు చేసిన కామన్ మెనూ కార్యక్రమం అటకెక్కింది, రోజుకో చోట ఫుడ్ పాయిజన్ నిత్య కృత్యంగా జరుగుతున్నది. చాలా వరకు గురుకులాలు, డిగ్రీ కళాశాలలు,%ఋ×% కళాశాలలు పక్కా భవనాలు లేక అందులో చదివే పిల్లలు నరకయాతన అనుభవిస్తున్నారు.రాష్ట్ర పరిధిలోని 11 విశ్వవిద్యాలయాల్లో ఇది వరకే మంజూరు అయినా టీచింగ్ పోస్టులు 2878 అయితే ప్రస్తుతం కేవలం 753 మంది మాత్రమే టీచింగ్ ఫ్యాకల్టీ పనిచేస్తున్నది అంటే 70% ఖాళీలతో కాలం వెళ్లదీస్తున్నాయి, పార్ట్ టైం, కాంట్రాక్టుఫ్యాకల్టీయే దిక్కైంది.కొన్నిచోట్ల పాఠాలుచెప్పకుండానే పరీక్షలు పెట్టే పరిస్థితి దాపురించిందంటే పరిస్థితి ఎంతదారుణంగా వుందోఅర్థంచేసుకోవాలి.3 స్పెషలైజ్డ్ యూనివర్సిటీల్లో 50% ఖాళీలతో నెట్టుకొస్తున్నారు. యూనివర్సిటీలకు విసి లను నియమించి చేతులు దులుపుకున్న ప్రభుత్వం యూనివర్సిటీ లకు సంబంధించి కీలక నిర్ణయాలను తీసుకునే పాలకమండళ్ళను మాత్రం నియమించకుండా చోద్యంచూస్తున్నది.రాష్ట్రం లోని 149 డిగ్రీ కళాశాలల్లో 4059 టీచింగ్ పోస్టులు మంజూరు అయితే 2598 టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐటిఐ వృత్తి విద్యా కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు,జూనియర్ కళాశాలల్లో ఇప్పటికి గెస్ట్ లెక్చరర్లతోనే బోధన నడుస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారసమయం లో అనేక హామీలు,గ్యారెంటీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు నెరవేర్చకుండా విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటముంచింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఒక సంవత్సర కాలంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సంవత్సర కాలం దాటినా 20 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా నిరుద్యోగులను ధోకా చేస్తున్నది. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన నోటిఫికేషన్ తమ ఖాతాలో వేసుకుంటున్నది తప్పితే కొత్త నోటిఫికేషన్ల విడుదలకు చర్యలు తీసుకోవట్లేదు.యువ వికాసం పేరుతో 5 లక్షల రూపాయల కార్డు లను యువతకు జారీ చేస్తామని,విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని అరచేతిలో వైకుంఠం చూపించి ఓట్లు దండుకుని ఇప్పుడు వెర్రి వేషాలు వేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నది. ప్రొఫెషనల్ కోర్సులను అందిస్తున్న ప్రైవేటు, అటానమస్ కళాశాలల్లో ఫీజులు పెంపునకు ప్రతిపాదించిన టి ఏ ఎఫ్ ఆర్ సి తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. ఈ నిర్ణయం వల్ల యాజమాన్యాలు విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తూ, ఉన్నత విద్యను పేద వర్గాల విద్యార్థులకు దూరం చేస్తున్నాయి, మెరిట్ విద్యార్థులు అధిక ఫీజుల కారణంగా ఆయా కళాశాలల్లో సీటు పొందలేకపోతున్నారు.

వెంటనే ఈ బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించడంతో పాటుగా, పెండింగ్ లో ఉన్న ఫీ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయాలని,విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని, టి ఏ ఎఫ్ ఆర్ సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని,యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ ను వాటి బడ్జెట్ మేరకు పెంచాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం. లేకపోతే విద్యార్థి ,నిరుద్యోగ సమాజం ఈ ప్రభుత్వాన్ని ఉపేక్షించబోదు. ఈ కార్యక్రమంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అక్కిరి మహేష్, శంషాబాద్ విభాగ్ కన్వీనర్ , సూర్య ప్రకాష్, ఎల్బీనగర్ విభక్ కన్వీనర్, శ్యామ్ కిరణ్, స్టేట్ లా ఫోరం కన్వీనర్ మల్లగిడి సాయి చరణ్, మహేశ్వర నగర్ కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి మండల ప్రజలందరికి హెరీలీ శుభాకాంక్షలు



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 13 మార్చ్కొండమల్లేపల్లి మండల ప్రజలందరికి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ఎంపీపీ హెలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వసంత రుతువుకు నాందీ ప్రస్తావనగా, పచ్చని చిగురుతో కొత్తదనం సంతరించుకొని, వినూత్నంగా పునఃప్రారంభమయ్యే ప్రకృతి కాలచక్రానికి హెరీలీ పండుగ స్వాగతం పలుకుతుందని రేఖా శ్రీధర్ రెడ్డి గారు అన్నారు. చిగురించే ఆశలతో తమ జీవితాల్లోకి నూతనత్వాన్ని హెరీలీ రూపంలో స్వాగతం పలికే భారతీయసంప్రదాయం రమణీయమైనదని తెలిపారు. భేదభావాలను వీడి పరస్పర ప్రేమ, అభిమానాలను చాటుకొంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెరీలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## 115 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములో గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణానిక. 6 లక్షలు ఇవ్వాలి సీపీఎం డిమ్యాండ్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 13మార్చ్మండల కేంద్రంలో మండల కేంద్రంలో 115 సర్వే నెంబర్లు పేదలు గుడిసెలు వేసుకున్న వారికి ఎస్సీలకు ఇండ్ల నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ఇంటింటి సిపిఎం పోరుబాట కార్యక్రమంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ దాదాపు 23 సంవత్సరాలు నుండి ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకొని ఎస్సీ కులాలు ఇతర పేదలు నివాసముంటున్న గత ప్రభుత్వాలు పక్క గృహాలు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినప్పటినుంచి ఇప్పటికి అమలు గాని పరిస్థితి ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు 2023 డిసెంబర్ అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చేపడతామని ఎన్నికల హామీలు ఇవ్వడం జరిగింది. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది మొదటి దశలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకుని వారికి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని అంబేద్కర్ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని మౌలిక సమస్యలు డ్రైనేజీ కరెంటు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కావలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## బాధ్యతలు స్వీకరించిన సత్య శిలా రెడ్డి

కొత్తూరు, సూర్య టుడే (మార్చి13)బీ కొత్తూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సత్య శిలారెడ్డి. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై జి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లాకు బదిలీ అయినారు.



## హెూళీ శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ. బాలు నాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ 13 మార్చ్

పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక అయిన హెూళీ పండుగను పురస్కరించుకుని దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక హెూళీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని కోరుకుంటున్నాను. సత్సంగతి, శుభాభివృద్ధి మరియు సంతోషంతో మీరు... మీ లక్ష్యాలతో మరొక మెట్టు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నాను.సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రజాసేవకు నిత్యం అంకితమై ఉన్న నాకు, మీ అందరి మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ అందించాలని కోరుకుంటూ, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు మరోసారి హెూళీ పండుగ శుభాకాంక్షలు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 14
మార్చి 2025

# చదువుకోమని మిమ్ములను కొట్టలేం..తిట్టలేం

## అందుకే నాకు నేనే శిక్షించుకుంటున్నా

## గుంజీలు తీసి..విద్యార్థులకు క్షమాపణలు చెప్పిన టీచర్

విజయనగరం,మార్చి13 ఈ రోజుల్లో పెద్దలు, పిల్లలు అనే తేడా లేకుండా.. స్మార్ట్‌ఫోన్లతో గడిపేస్తున్నారు.. టీవీలకు ఎగబడుతున్నారు.. అందేకాదు.. ఉపాధ్యాయుడు మంచి మాటలు చెబితే.. పట్టించుకోవడం తర్వాత సంగతి.. ఎదురు తిరగడం.. మరోవైపు.. మా పిల్లలపై మీరు వ్యవహరించిన తీరు సరిగా లేదంటూ.. పిల్లల తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులను తప్పుబడుతోన్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.. ఈ నేపథ్యంలోనే.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నాం.. అందుకే నన్ను నేనే శిక్షంచుకుంటున్నాను అంటూ.. ఉపాధ్యాయుడుచేసిన పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..ఓ ఉపాధ్యాయుడు గుంజీలు తీయడం, పొర్లు దండాలు పెట్టడం వైరల్‌గా మారిపోయింది.. విజయనగరం జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బొబ్బిలి మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించు కుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ మేం ఏమి చేయలేం నిస్సహాయ స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రస్తుత రోజుల్లో పిల్లలకు చదువు రాకపోతే వాళ్లకి బుద్ధి నేర్పే పద్ధతిలో మేం చెప్తే మా పైన అధికారులు, తల్లిదండ్రులు చర్యలు తీసుకుంటున్నారు.. మేం ఏమి చేయాలో తోచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.. మమ్మల్ని క్షమించండి అంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దండం పెట్టారు.. స్టేజ్‌పై గుంజీలు తీశారు.. మీకు మేం ఏమీ చేయలేకపోతున్నందుకే ఈ విధంగా గుంజీలు తీసున్నానని పేర్కొన్నారు.. మేం కొట్టలేం.. తిట్టలేం.. ఏమీ చేయలేం.. మీ దగ్గర చేతకాని వారిలాగా చేతులు కట్టుకుని ఉండాల్సిన పరిస్థితి వచ్చింది.. అంటూ ఆ హెచ్‌ఎం చేసిన వ్యాఖ్యలు.. ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్నాయి.. దీంతో.. ఆ వీడియో కాస్తా ఇప్పుడు వైరల్ అవుతోంది..

# సస్పెన్షన్ ఏకపక్ష నిర్ణయం: హరీష్ రావు



హైదరాబాద్,మార్చి13 సూర్యాపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి సస్పెన్షన్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. జగదీశ్ రెడ్డిని ఈ సెషన్ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించగానే.. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఉరిశిక్ష వేసేటప్పుడు కూడా చివరిసారిగా మాట్లాడేందుకు అవకాశం ఇస్తారు సర్.. మీరు ప్రధాన ప్రతిపక్షానికి మీరు మైక్ ఇవ్వరా సర్ అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సభలో మాట్లాడేందుకు మాకు ఎందుకు అవకాశం ఇవ్వరని హరీశ్‌రావు సభాపతిని ప్రశ్నించారు.స్పీకర్ నిర్ణయాన్ని నిరసిస్తూ.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వచ్చారు. తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభ నుంచి బయటకు వచ్చిన జగదీశ్ రెడ్డి కేసీఆర్ ఛాంబర్‌లో కూర్చున్నారు. అక్కడ్నుంచి కూడా వెళ్లిపోవాలని చీఫ్ మార్షల్ జగదీశ్ రెడ్డికి సూచించారు. సభ నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని బీఆర్‌ఎస్ సభ్యులు చీఫ్ మార్షల్‌కు సూచించారు. ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో కూర్చుంటే అభ్యంతరమేంటని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.

# ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

## మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ



హైదరాబాద్,మార్చి 13 జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాల న్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలని కోరాం. అయినా, పట్టిం చుకోకుండా నియంతృత్వ పోకడలతో సభను 5 గంటలపాటు వాయిదా వేశారు. ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు, ముగ్గురు మంత్రులతో మాట్లా డించి.. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు ఏకపక్ష నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.


# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

## ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని త్వరగా తీసుకురావాలి- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ




సికింద్రాబాద్,మార్చి 14
సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని సీతాఫల్ మండి రోడ్డు మీద ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి మాదిగ మాట్లాడుతూ జెడ్పీటీసీ స్థాయి నుండి ముఖ్యమంత్రి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే అని అనేక సభల్లో మాట్లాడిన రేవంత్ రెడ్డి నేడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకువచ్చి మాదిగలకు న్యాయం చేయడాన్ని తన నైతిక బాధ్యతగా గుర్తించాలని డిమాండ్ చేశారు.మాదిగల వల్ల రేవంత్ రెడ్డికి లాభం జరిగిందే తప్ప రేవంత్ రెడ్డి వల్ల మాదిగలకు ఒరిగింది ఏం లేదని అన్నారు.అయితే ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేసిందని అన్నారు.ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురాకముందే గ్రూపు -1 గ్రూప్ -2 గ్రూప్ -3 , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మొదలగు పరీక్షల ఫలితాలు విడుదల చేసి మరొకసారి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేసిందని అన్నారు.మాదిగలకు మాటలు చెప్పి మాలలకు ఉద్యోగాలు దోచిపెడు తుందని అన్నారు.రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాదిగలు దీక్షలు చేస్తుంటే,ఆ దీక్షలను అడ్డుకొని ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్నారని అన్నారు.ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు,నియంతృత్వ విధానాలు అమలు చేయడమేనా అని ప్రశ్నించారు..? ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలులోకి తీసుకురా వాలని డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని అన్నారు.ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డప్పు మల్లిఖార్జున్, నందిరాం సీతారాం,సుజాత,వేణు తదితరులు పాల్గొన్నారు.

# భవాని మాత విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి





జహీరాబాద్, సూర్యా టుడే న్యూస్ మార్చి 13 జహీరాబాద్ పట్టణం రంజోల్ భవాని మాత ఆలయంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు భవాని మాత విగ్రహాన్ని ధ్వంసం చేసి విగ్రహం బయటప డేశారు. తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ లో వరుస హిందూ మందిరాల మీద దాడులు జరగడం ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన విషయమని, దాడి చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఉన్నత అధికారులకు కోరడం జరిగింది.

# శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం





చండూర్ మార్చి 13 (సూర్య టుడే): చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలోని శ్రీశ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పాల్గున మాసం, శుక్లపక్షం నాడు ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. పరిసర ప్రాంతాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి గురువారం రోజు తెల్లవారుజామున స్వామి అమ్మవార్ల కళ్యాణానికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను దేవాలయ కమిటీ చైర్మన్ గన్ రెడ్డి రమ్య రామలింగారెడ్డి ఎండోమెంట్ కార్య నిర్వహణ అధికారి అంబంటి నాగిరెడ్డి కలిసి అందజేశారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చారు.

వారు తెచ్చిన తలంబ్రాలను స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, దేవాలయ కమిటీ సభ్యులు కాటేపాక శంకర్ కోలాట బృందం, లక్నేనిగూడెం గ్రామ భజన బృందం, కళాకారులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# అంగన్వాడి సెంటర్లల్లో హెూలీ సంబరాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 13
చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా నగర్ అంగన్వాడి సెంటర్ 4 తోపాటు కురుమేడు అంగన్వాడి 2 సెంటర్లలో ఆనందంగా హెూలీ పండుగ సంబరాలను చిన్నారుల సమక్షంలో జరుపుకున్నారు. సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ పిల్లలకు హెూలీ పండుగ ప్రాముఖ్యత, ఆచారాలు, రంగుల గురించి వివరించారు. రసాయన రంగులు వాడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పండుగ జరుపుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ సందర్భంగా టీచర్లు పద్మ ,అంజలి మాట్లాడుతూ హెూలీకి ఒకరోజు ముందు, హెూలీకా దహన్ జరుపుకుంటారని, ఇది పౌరాణికం ప్రకారం..
ఈరోజున, విష్ణువు తన భక్తుడైన ప్రహ్లాదుడిని కాపాడటానికి ప్రహ్లాదుడి తండ్రి రాక్షస రాజు హిరణ్యకశపుడు, అతని సోదరి హెూలీక దుష్టులను ఓడించాడని నమ్ముతారన్నారు. కాబట్టి హెూలీ చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు వెంకటమ్మ పుల్లమ్మ అంగన్వాడి ఆయాలు చాలమ్మా స్వరూప పిల్లలు తల్లులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మండలం గొల్లపల్లి బీసీ కాలనీ అంగన్వాడి సెంటర్లో ప్రెగ్నెంట్ ఉమెన్ పేరెంటు ఆల్ కమింగ్ సెలబ్రేషన్ నిర్వహించారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఏప్పుడు ..?

## భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 13) గ్రామ పారిశు ద్ధ్యం, మంచినీటి సౌకర్యం, మలమూత్ర నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ, మురికి నీటి నిర్వహణ, గ్రామాలలో ఎన్నో సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి అన్నారు .వారు మాట్లాడుతూ... గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో సంవత్సరం దాటిన ఇప్పటికీ స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడం ఎంతో విడ్డూరంగా ఉంది రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు ముఖ్యంగా పారిశుద్ధ కార్మికులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావట్లేదని గగోలు పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు వెంటనే జీతాలు అందజేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి గ్రామాలకు అభివృద్ధికి తోడ్పడుతారని కోరడం జరిగింది. హెూలీ సంబరాలు చేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కల్వకోలు తిరుపతి, ఆనిమోని కృష్ణ పాల్గొన్నారు.

## సంపాదకీయం

### జనాభా పెరుగుదల...

# దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి.

హోలీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు.

ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడింది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడింది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత

విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు. ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభిశృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అవసరం లేదని గుర్తించాలి.

గురువారం 13-3-2025 -ఎడిటర్

# హోళీ పండగకు రకరకాల ఆచారాలు

## - రంగులు చల్లుకోవడలో ఆనందం- కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు




హైదరాబాద్,మార్చి13వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చొబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలి

- ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం
- అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు
- పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ



అమరావతి,మార్చి13: వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృదష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జిఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు (అఓ అరజీనిటసజీశిజీబీ) భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబaస ఔజీసజీ ఒనీaబర) అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిందని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేలు ÷న్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యూఏట్ ఎమ్మెల్సీ ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చక కూడా ఇలాంటి క్రిమినల్స్ విషయంలో ఉదాసీనంగా ఉండడం తగదని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీని ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చాడని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో డబ్బు సంచులు మొదలుకోని అన్ని ఏయూలోనే జరిగాయన్నారు. యూజిసి రూసా నిధులు డిపిఆర్ ప్రకారం కాకుండా కోట్లది రూపాయయలు ఇష్టాను సారం నిధులు డైవర్ట్ చేశారని ఆరోపించారు.

# మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతకరం

- స్పీకర్‌ను అవమాననించారంటూ ఆందోళన
- క్షమాపణలు చెప్పాలని డిమాండ్



హైదరాబాద్,మార్చి13 సభ మీ సొంతం కాదంటూ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడడం రచ్చకు దారి తీసింది. ఈ క్రమంలో మంత్రులు సభాపతితో భేటీ అయ్యారు. జగదీష్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలని అందరూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్‌పై జగదీష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. స్పీకర్‌పై ఇంత అహంకారంగా మాట్లాడటం తాను ఎప్పుడూ చూడలేదన్నారు. ప్రజాస్వామ్యంలో స్పీకర్ చైర్‌కు కొన్ని అధికారాలు ఉంటాయని, దీనిపై సీరియస్ నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ అన్నారు. జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ రెడ్డి జోక్యం చేసుకుని జగదీష్ రెడ్డి స్పీకర్‌ను బెదిరిస్తున్నారని.. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఏడాదిలో ఏం చేయాలో చేసి తమ సత్తా చూపించామన్నారు. ఏం చేయబోతున్నమో కూడా చెప్పామని శ్రీధర్ బాబు అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు అసెంబ్లీ లాబీలో చిట్‌చాట్‌గా మాట్లాడారు. స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలని. ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయకపోతే స్పీకర్‌పై అవిశ్వాసం పెడతామన్నారు. నిన్న ముఖ్యమంత్రి అక్షింతలు వేయడం.. ఈరోజు సభలో కాంగ్రెస్ సభ్యులు రెచ్చిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ రెడ్డి స్పీకర్‌ను అవమానించలేదని, 'సభ మీ ఒక్కరిదీ కాదు - సభ అందరదీ అని' జగదీష్ రెడ్డి అన్నారని, మీ అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుందని ప్రశ్నించారు. మీ ఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ పదం కాదన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎందుకు నిరసన చేశారో తెలీయదని.. సభను ఎందుకు వాయిదా వేశారో తెలీదని అన్నారు. కాంగ్రెస్ డిపెన్స్‌లో పడిందని, స్పీకర్‌ను కలిశామని, రికార్డు తీయాలని అడిగామన్నారు. దళితుడుని అగౌవరం పరిచే విధంగా జగదీష్ రెడ్డి మాట్లాడలేదన్నారు. 15 నిమిషాల అయినా వీడియో రికార్డు స్పీకర్ తెప్పించలేదని, అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మాట్లాడకుండా బ్లాక్ చేశారని హరీష్ రావు అన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
శుక్రవారం 14
మార్చి 2025




## హెూలీ రోజు బ్యాంకులకు సెలవు ఉందా..

దేశంలో ఈరోజు, రేపు (మార్చి 14న) హెూలీ పండుగ సందర్భంగా పలు చోట్ల బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. అయితే ఈరోజు ఏ ప్రాంతాల్లో హాలుడే ఉంది. ఎక్కడ పనిచేస్తాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో సెలవులు ఉండగా, మరికొన్ని చోట్ల మాత్రం బ్యాంకులు పనిచేస్తాయి.మార్చి 13: హెూలిక దహన్‌రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా  ఇచ్చిన సెలవుల షెడ్యూల్ ప్రకారం మార్చి 13న గురువారం హెూలిక దహన్ పండుగ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో బ్యాంకులకు హెలిడే ఉంది. ఈ పండుగ కారణంగా ప్రధానంగా డెహ్రాడూన్, కాన్పూర్, లక్నో, రాంచీ, తిరువనంతపురం ప్రాంతాల్లో మాత్రమే బ్యాంకులకు సెలవు ఉంటుంది.




## హెూలీకి ముందే షాక్..

### భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

దేశంలో హెూలీ పండుగకు ముందే పసిడి ప్రియులకు షాకింగ్ న్యూస్ వచ్చేసింది. నిన్నటితో పోల్చితే ఈరోజు బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అయితే ఏ మేరకు పెరిగాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుదాం.ఈరోజు బంగారం వెండికొనుగోలు చేయాలని భావిస్తున్నారా. అయితే ఓసారి ఈ రేట్లను తెలుసుకుని వెళ్లండి. ఎందుకంటే నేడు (మార్చి 13న) ఉదయం నాటికి ఈ రేట్లు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ఈరోజు హైదరాబాద్, విజయవాడలో 24%ఖ% బంగారం ధర 10 గ్రాములకు రూ.87,980కు చేరుకుంది. ఇది నిన్నటితో పోల్చితే రూ. 630 పెరగడం విశేషం. ఇక 22%ఖ% బంగారం ధర 10 గ్రాములకు రూ. 80,650గా ఉంది. ఇదే సమయంలో ఢిల్లీలో 24%ఖ% గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 88,140కు చేరుకోగా, 22%ఖ% పసిడి రేటు 10 గ్రాములకు రూ. 80,810 స్థాయికి చేరుకుంది.




#### వెండి ధరల పెరుగుదల

మరోవైపు దేశీయ మార్కెట్లో వెండి ధరలు కూడా పుంజుకున్నాయి. ప్రస్తుతం వెండి ధరలు ఢిల్లీలో కిలోకు రూ.1,00,100 స్థాయికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో పూణే, లక్నో, ముంబయి, బెంగళూరు వంటి నగరాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. ఇక హైదరాబాద్?, విజయవాడలో వెండి ధరలు ఏకంగా రూ. 2200 పెరిగి రూ. 109,100 స్థాయికి చేరాయి. ఈ వెండి ధర నిన్న రూ. 106,900గా ఉంది.

#### రేట్ల పెరుగుదలకు కారణమిదే..

దేశంలోని  (కస్టమర్ ప్రైస్ ఇండెక్స్) ద్రవ్యోల్బణ డేటా ఊహించిన దానికంటే తక్కువగా నమోద వడంతో బంగారం ధరలు అధికమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో అమెరికాలో ద్రవ్యోల్బణం కూడా నెమ్మదిగా తగ్గడం కారణమని అంటున్నారు

. దీంతోపాటు భారతీయ రిజర్వ్ బ్యాంకు అమెరికా ఫెడరల్ రిజర్వ్‌నుంచి రేట్ల కోతలపై ఆశలు పెరగడం, ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు, భౌగోళిక, రాజకీయ అనిశ్చితి వంటివి కూడా బంగారం ధరల పెరుగుదలను ప్రేరేపించాయి.

## ఒకేసారి పెట్టుబడి.

### .30 ఏళ్లపాటు నెలకు రూ.87 వేల ఆదాయం, ఎలాగంటే..

పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి వర్తిస్తుంది. కానీ దీనిని ప్లాన్ ప్రకారం చూసుకుంటే, జాబ్ తర్వాత ఇబ్బందులు లేకుండా ఉంటారు. ఆ సమయంలో మీ రోజువారీ ఖర్చుల్ని నెరవేర్చేందుకు క్రమం తప్పకుండా ఆదాయం కూడా అవసరమవుతుంది. కానీ పదవి విరమణ తర్వాత ఆదాయం సంపాదించడానికి ఎటువంటి అవకాశం ఉండదు. కాబట్టి ఇప్పటి నుంచే చిన్న మొత్తాలను సేవ్ చేయడం ద్వారా మీరు మంచి రాబడులను పొందవచ్చు. ఆ క్రమంలో నెలకు 87 వేలను 30 ఏళ్లపాటు పొందే అవకాశం ఉంటుంది. అది ఎలా అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

పెట్టుబడి ప్లాన్
దీని కోసం మీరు ఒకేసారి రూ. 5,00,000 లో పెట్టుబడి ద్వారా 30 సంవత్సరాలపాటు నెలకు రూ. 87,000 ఆదాయం ఎలా పొందవచ్చో తెలుసుకుందాం. ఉదాహరణకు మీ 25 ఏళ్ల వయస్సులో ఒకేసారి దీనిలో రూ. 5,00,000 పెట్టుబడిగా చేస్తే , మీరు ఈ పెట్టుబడిపై వార్షిక రాబడి సగటున 12% పొందే అవకాశం ఉంటుంది. ఆ క్రమంలో 30 ఏళ్లపాటు అది క్రమంగా వృద్ధి



చెందుతుంది. దీంతో 30 సంవత్సరాలలో అంచనా వేసిన మూలధన లాభం రూ. 1,44,79,961కు చేరగా, పదవీ విరమణ తర్వాత మొత్తం రూ. 1,49,79,961 చేరుకుంటుంది. అంటే మీ 55 ఏళ్ల వయస్సుకు చేరుకున్నప్పుడు ఈ మొత్తం వస్తుందని చెప్పవచ్చు.

ఇక పదవీ విరమణ మొత్తంపై ఆదాయపు పన్ను: ప్రస్తుతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను రేటు 12.5% అనుకుంటే, రూ. 1,49,79,961 పై అంచనా వేసిన పన్ను రూ. 17,94,370.125 (రూ. 1,25,000  మినహాయింపుతో) అవుతుంది. పన్ను చెల్లించిన తరువాత, మిగిలిన పదవీ విరమణ నిధి రూ. 1,31,85,590.875 ఉంటుంది. ఇది  పెట్టుబడికి అంచనా వేసిన కార్పస్ అవుతుంది.

## బుమ్రా కెరీర్?పై

### షేన్ బాండ్ ఆందోళన




టీమ్ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం వెన్నునొప్పి గాయం నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. మరో 10రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీల్?లో బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో అతడి కెరీర్?పై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ షేన్ బాండ్ ఆందోళన వ్యక్తం చేశాడు. మరోసారి అదే స్థానంలో గాయం రిపీట్ అయితే అతడి కెరీర్ ప్రమాదంలో పడుతుందని అన్నాడు. బుమ్రా విషయంలో బీసీసీఐ ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని బాండ్ పేర్కొన్నాడు. 'ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్?లో బుమ్రాను వరుసగా రెండు కంటే ఎక్కువ మ్యాచ్?ల్లో ఆడించకూడదనేనది నా అభిప్రాయం. అదే ప్లేస్?లో బుమ్రాకు మరోసారి గాయం జరిగితే, మళ్లీ సర్జరీ చేయడం కూడా కష్టంగా ఉంటుంది. దీంతో అతడి కెరీర్? రిస్క్?లో పడుతుంది.
మరి మేనేజ్?మెంట్ బుమ్రా విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో చూడాలి. జట్టుకు బుమ్రా విలువైన ఆటగాడు. ఫిట్?గా ఉన్నాడన్న ధైర్యంతో ఐపీఎల్ నుంచి బుమ్రాను డైరెక్ట్?గా టెస్టు ఫార్మాట్?లో బరిలోకి దిగడం రిస్క్?తో కూడుకున్న పని' అని ఓ స్పోర్ట్స్ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న బాండ్ పేర్కొన్నాడు. కాగా, ఈ ఏడాది జూన్?లో టీమ్ఇండియా ఇంగ్లాండ్? పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటలో ఇంగ్లాండ్?తో భారత్ 5 టెస్టు మ్యాచ్?లు ఆడనుంది. జూన్ 20న పర్యటన ప్రారంభం కానుంది. ఈ సిరీస్?తోనే టీమ్ఇండియా 2025-27 వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ సైకిల్ ప్రారంభిస్తుంది. అందుకే ఈ సిరీస్?ను బీసీసీఐ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోనుంది. గతేడాది ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా గాయపడ్డాడు. ఆసీస్?తో టెస్టు సిరీస్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన బుమ్రా చివరి మ్యాచ్?లో వెన్నునొప్పి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మ్యాచ్?లో మధ్యలోనే బుమ్రా తప్పుకున్నాడు. ఆ తర్వాత ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి కూడా బుమ్రా దూరమయ్యాడు.2025 ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్ ప్రారంభ మ్యాచ్?లకు బుమ్రా దూరం కానున్నట్లు తెలుస్తోంది.

## కెప్టెన్ గా రోహిత్ అరుదైన క్లబ్ లోకి ఎంట్రీ..

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిపించిన సారథి రోహిత్ శర్మ తాజాగా అరుదైన ఘనత సాధించాడు. భారత్ మూడో చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించిన హిట్ మ్యాన్.. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నాడు. దీంతో ఒక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును నెగ్గిన నాలుగో కెప్టెన్ గా నిలిచాడు. ఈ లిస్టులో ఇప్పటికీ కేవలం ముగ్గురు మాత్రమే ఉండగా, తాజాగా రోహిత్ చేరికతో ఈ సంఖ్య నాలుగుకు చేరింది. దాదాపు 29 ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన ఈ మెగాటోర్నీలో భారత్ దూకుడైన ఆటతీరు ప్రదర్శించింది. ఆడిన ఐదు మ్యాచ్ ల్లోనూ విజయం సాధించి, అన్ బీటెన్ గా ఈ టైటిల్ ను కైవసం చేసుకుంది. గతేడాది రోహిత్ సారథ్యంలోనే టీ20 ప్రపంచకప్ ను కూడా భారత్ ఇలాగే అన్ బీటెన్ గా ఉంటూ సాధించడం విశేషం. అయితే తాజా టోర్నీలో రోహిత్ నమోదు చేసిన ఘనతను చూసి, భారత అభిమానులు ముచ్చట పడుతున్నారు. ఇక ఐసీసీ వన్డే టోర్నీలో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచిన క్రికెటర్లను పరిశీలిస్తే.. క్లైవ్ లాయిడ్ (1975 వన్డే ప్రపంచప్, వెస్టిండీస్), రికీ పాంటింగ్ (2003, వన్డే ప్రపంచకప్, ఆస్ట్రేలియా), ఎంఎస్ ధోనీ (2011 వన్డే ప్రపంచకప్, భారత్) మాత్రమే గతంలో ఈ ఘనత సాధించారు. తాజాగా రోహిత్ కూడా వీరితో చేరాడు. అయితే పై ముగ్గురు వన్డే ప్రపంచకప్ లో ఈ ఘనత సాధిస్తే, రోహిత్ మాత్రం.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఈ ఫీట్ రిపీట్ చేశాడు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్ల భిన్నంగా నిలిచినది ఏదైనా ఉందంటే, రోహిత్ ఆటతీరే అనడంలో ఎలాంటి సందేహం లేదు. సెకండ్ బ్యాటింగ్ కు కష్టసాధ్యమైన పిచ్ పై తను 76 పరుగులతో రాణించి, జట్టును విజయం వైపు నడిపించాడు. ఇక ఫైనల్లో తను భిన్నంగా ఏమీ ఆడలేదని రోహిత్, మ్యాచ్ ముగిశాక చెప్పుకొచ్చాడు. దుబాయ్ లో పరిస్థితుల రిత్యా, గత నాలుగు మ్యాచ్ ల్లో ఎలాగైతే ఆడానో, ఈ మ్యాచ్ లోనూ అలాగే ఆడినట్లు పేర్కొన్నాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడి, వీలైనంతగా పరుగులు సాధిస్తే, ఛేజింగ్ సాఫీగా సాగుతుందని భావించినట్లు తెలిపాడు. పవర్ ప్లే ముగిశాక, ఫీల్డ్ స్ప్రెడ్ అయ్యాక, దానికి తగినట్లుగా గేమ్ ప్లాన్ రూపొందించుకున్నట్లు పేర్కొన్నాడు.




## ఫైనల్ మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్‌షిప్

2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్- న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది. ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు.





## ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం

డా రంగంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి.హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్‌ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 14 మార్చి 2025

# అమీర్‌ఖాన్ ఇంటికి వెళ్లిన సల్మాన్, షారూఫ్ ఖాన్‌లు







బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్‌ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్‌ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్లు సమాచారం.

# నుపమ పరదా సినిమాలో సమంత గెస్ట్‌రోల్?



## ఆఅ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది. ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళలోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్ధతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగా పాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్ గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడిగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అంటున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు.

# కిల్లర్ హీరోయిన్‌కు కర్ణాటక స్టేట్ అవార్డు



తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తాను చాటుతోంది కన్నడ నాయిక జ్యోతి పూర్వజ్. ఆమె ప్రస్తుతం సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కిల్లర్' లో నటిస్తోంది. విశేషం ఏమంటే ఆమె నటించిన కన్నడ చిత్రం 'వర్ణపతల' కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డులో రెండవ ఉత్తమ చిత్రంగా నిలచించింది. ఈ అవార్డు రావడం పట్ల జ్యోతి పూర్వజ్ హర్షం వ్యక్తం చేయగా, 'కిల్లర్' టీమ్ ఆమెను అభినందించింది. 'శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ ప్రస్తుతం కిల్లర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి దీనిని నిర్మిస్తున్నారు. 'కిల్లర్' పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.


# ప్రభాస్ అంటే ఆమాత్రం కేజ్రీ ఉంటుంది..?

## 21 సలార్ రీరిలిజ్...అప్పుడో బుక్ అయిపోయిన టికెట్స్




కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్‌ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్డ్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు. ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్‌లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు. ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే .

# ఎన్టీఆర్ ధరించిన గడియరం ధర ఎంతో తెలుసా..?



జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఎన్టీఆర్ కొత్త లుక్ తో పాటు, ఆయన ధరించిన వాచ్ కూడా చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు. ఈ మోడల్ వాచ్ ప్రపంచవ్యాప్తంగా 106 మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి జూనియర్ ఎన్టీఆర్ చేతిలో ఉంది. మెక్‌లారెన్ కారు నుండి ప్రేరణ పొందిన ఈ గడియారం ప్లాటినం, చైనాను కూడా ఉపయోగిస్తుంది. ఈ గడియారం అరుదైన యంత్రాంగాన్ని ఉపయోగించి తయారు చేయబడింది. రిచర్డ్ మిల్లె కంపెనీ ఒక గడియారాన్ని నిర్మించడానికి 2800 గంటలు పట్టిందని చెబుతుంది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com